క్లుప్తంగా

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



బాధితునికి నగదు అందజేస్తున్న జడ్జి తంగమణి

డోన్ టౌన్ : సమాజిక సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సీనియర్ సివిల్ జడ్జి తంగమణి పిలుపునిచ్చారు. పట్టణానికి చెందిన ఆల్పాటీ మధుకు గుండె జబ్బు చికిత్స కోసం స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సేకరించిన నగదును శనివారం పాతబస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద బాధితునికి జడ్జి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు సీసం గుంతల ఆలా మధు, సభ్యులు చంద్ర, నారాయణస్వామి, భాస్కర్, యోగి, పూల లలిత తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న వీడీ రాజగోపాల్

కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా ఆలయంలో శనివారం మాజీ మైన్స్ అండ్ జియాలజీ మాజీ డైరెక్టర్ వీడీ రాజగోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రాంప్రసాద్ షిర్డీ సాయిబాబాకు అర్చనలు, అభిషేకం చేశారు. వీడీ రాజగోపాల్ రచించిన భావ పరిమళాల క్రోధి నామ ఉగాది కవితల సంకలనాన్ని బాబాకు సమర్పించారు. కార్యక్రమంలో వీడీ నరేంద్రకుమార్, షిర్డీసాయి సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వీడీ రామకృష్ణ, విజయ్‌కుమార్, గానమోహన్ పాల్గొన్నారు.

పూలే లైఫ్ టైం అవార్డుకు శేఖర్‌బాబు ఎంపిక

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లకు చెందిన రచయిత, కవి, రేడియో ఆర్టిస్ట్ పల్లోలి శేఖర్ బాబు మహాత్మా జ్యోతిరావు పూలే లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ చైర్మన్, అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి ఈ అవార్డును శనివారం ప్రకటించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, వారిలో చైతన్యం నింపడానికి రచిస్తున్న రచనలు, కవిత్వం, సాంఘిక నాటకాలను దృష్టిలో పెట్టుకొని అవార్డుకు ఎంపిక చేశారని శేఖర్‌బాబు చెప్పారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

కోవెలకుంట్ల: అక్రమంగా కోవెలకుంట్ల నుంచి మద్యం బాటిళ్లు తరలిస్తున్న మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వరప్రసాద్ తెలిపారు. దొర్నిపాడు మండలం డబ్లు గోవిందిన్నె గ్రామానికి చెందిన రాంప్రసాద్ 95 మద్యం బాటిళ్లను బైక్‌పై తీసుకెళ్తుండగా అందిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు. అతనిని అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లు, బైక్ సీజ్ చేసినట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

పట్టణంలోని ఎల్‌ఎం కాంపౌండ్‌లో పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ వరప్రసాద్ తెలిపారు. కాలనీకి చెందిన ఐదుగురు శనివారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి వారి వద్ద నుంచి రూ. 5,270 నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ అంగన్‌వాడీ టీచర్ మృతి

ప్యాపిలి: పట్టణంలో నివాసం ఉంటున్న రిటైర్డు అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీదేవి (75) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. దాదాపు 40 సంవత్సరాల పాటు ఆమె ప్యాపిలిలో అంగన్‌వాడీ కార్యకర్తగా సేవలు అందించి పదవీ విరమణ పొందారు. 1 నుంచి 5 వ తరగతి వరకు ట్యూషన్లు నిర్వహించారు. లక్ష్మీదేవి అక్క ట్యూషన్‌గా ఆమె స్థానికంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పూర్వ విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ గంటా సుబ్బారావు

బనగానపల్లె రూరల్ : పట్టణంలోని ప్రధాన రోడ్డు కూడళ్లల్లో బనగానపల్లె సీఐ గంటా సుబ్బారావు కేంద్ర ఆర్మీ బలగాలతో కలిసి శనివారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. అవుకు మెట్టసర్కిల్, పొట్టి శ్రీరాములు కూడలి, అస్థానం రోడ్డు తదితర ప్రాంతాల్లో కావాతు నిర్వహిస్తూ పెట్రోలింగ్ చేశారు.

కోవెలకుంట్ల: పట్టణంలోని బనగానపల్లె చౌరస్తాలో శనివారం ఎస్‌ఐ వరప్రసాద్ వాహనాల తనిఖీ చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, జమ్మలమడుగు తదితర ప్రాంతాలవైపు వెళ్లే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు.

వైభవంగా ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట

బేతంచెర్ల: పట్టణంలోని బైటిపేట కాలనీలో వెలసిన గాడుబావి ఆంజనేయస్వామి ఆలయంలో చైత్రమాసం శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా మంత్రాలు చదువుతుండగా భక్త జనసందోహం మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు.

డోన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేశాం

- సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి





మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ప్యాపిలి మండలం కలచట్ల టీడీపీ నాయకులు, తిరునాంపల్లె టీడీపీ కార్యకర్తలు

డోన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో డోన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, పేదలకు చేకూరిన లబ్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక స్వగృహంలో ప్యాపిలి మండలం కలచట్ల గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన 25 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామయ్య, రామమూర్తి, నాగరాజు, బాలాజీ, బాలరంగయ్య ఆధ్వర్యంలో బందెమ్మ గారి సుధాకర్, విరుపాపురం ఓబులేసు, ఆంజనేయులు, రామతిమ్మయ్య, రాంభూపాల్, రంగన్న, రామాంజనేయులు, జీవరత్నం, యువరాజు, జనార్ధన్, లక్ష్మన్న, రామాంజనేయులు, మల్లప్ప, ఉమామహేశ్వరుడు తదితరులకు మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిద్దామని, పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపజేశామన్నారు. విద్య వైద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యనిచ్చామన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రెసిడెన్షియల్ స్కూల్స్, పాలిటెక్నిక్, వెటర్నటీ పాలిటెక్నిక్, గొర్రెల పెంపకందారుల శిక్షణ కేంద్రం, డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వం నుంచి అన్నివర్గాలకు జరిగిన మేలును, పట్టణాలతోపాటు గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు బాధ్యతగా వివరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన చైర్మన్ శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు పెద్దయ్య, వెంకటరంగయ్య, తిమ్మరాజు, శివనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంప్రదాయాలను గౌరవించాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన

డోన్ టౌన్ : తెలుగు సంప్రదాయాలను గౌరవించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. క్రోధినామ సంవత్సర త్రైత సిద్ధాంత త్రైతశకం ఉగాది తెలుగు క్యాలెండర్లను ప్రబోధ సేవా సమితి సభ్యులతో కలిసి మంత్రి స్వగృహంలో శనివారం మంత్రి బుగ్గన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు తెలుగు తిధి నక్షత్రాలతో పాటు ఇంగ్లిష్ నెలలతో కలిపి క్యాలెండర్లను ముద్రించి ప్రజలకు అందిస్తూ హిందూ సంప్రదాయాలను గౌరవించడం అభినందనీయమన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన తిరునాంపల్లె గ్రామస్తులు

డోన్ మండలం తిరునాంపల్లె గ్రామానికి చెందిన టీడీపీ చెందిన కుటుంబాలు శనివారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. సింగిల్ విండో అధ్యక్షుడు తిరునాంపల్లె తిరుమలరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్న పోలు నాగరాజు, అమర్‌నాథ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఆదినారాయణ, మునిస్వామి, మునిచంద్ర, మునిరాజు, మోహనరంగడు బాలరాజు తదితరులు మంత్రి బుగ్గన సమక్షంలో పార్టీలో చేరారు.

నేడు వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం

డోన్ టౌన్ : పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ కార్యాలయం(మంత్రి బుగ్గన స్వగృహం) శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఆత్మీయ సమావేశానికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణంతో పాటు ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా

బనగానపల్లె రూరల్ : మండలంలోని పాతపాడు గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించే తొమ్మిది మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి శకుంతలకు శనివారం అందజేశారు. ఈ రాజీనామా చేసిన వారిలో కె శ్రీకాంత్, వెంకటరామిరెడ్డి,బి లక్ష్మన్న, అల్తాఫ్ హుస్సేన్, అనుష, కుమ్మరి విశ్వనాథ్, సురేఖ, చంద్రకళ, వెంకటపద్మావతమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున ప్రజలకు సేవలందిస్తూ పార్టీ,కులమతాలకు అతీతంగా ఎంతో అంకితభావం సేలందిస్తున్నామన్నారు. అయితే తమపై ఉద్దేశపూర్వకంగా కొందరు రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం వారికే మంచిది కాదన్నారు. ఇలాంటి వారికి ప్రజలే తమ ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పనున్నట్లు వారు పేర్కొన్నారు.

మారుమూల గ్రామాల్లోనూ శాశ్వత అభివృద్ధి పనులు



ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్ రెడ్డి

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మారుమూల గ్రామాల్లో సైతం శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టారని మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హుసేనాపురం, పెద్దపాయ గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని బుగ్గన అర్జున్ రెడ్డి ప్రజలకు వివరించారు. హుసేనాపురం గ్రామంలో వెటర్నరి పాలిటెక్నిక్ కళాశాల, గొర్రెల పెంపకందార్ల శిక్షణ కేంద్రాలను నిర్మించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మహేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజా మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి, పర్వతం మధు, నేరేడుచెర్ల చంద్రశేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి, శేఖర్ గౌడ్, సంజీవరెడ్డి, సాయికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్



ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని జయమ్మ, కాటసాని మేధాశ్రీరెడ్డి

బనగానపల్లె రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని సాదుకొట్టం, మాదసుపల్లె, జ్వాలాపురం గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, ఎంపీటీసీ బెడదల మహేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు జీటీ శ్రీవేణి, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం వెంకటేశ్వరరెడ్డి, బెడదల రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తిరుపాల్, నారాయణ, నాగార్జున, చిన్న నరసింహులు, తిరుపతయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, నాగన్న, కొట్టం మహేష్ సాదుకొట్టం వెంకటేశ్వర్లు, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ధ్యేయం



మల్యాల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ టౌన్ : పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌అమర్నాథరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మండలంలోని మల్యాల, బి.రామదుర్గం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నలభై ఏళ్లలో డోన్ నియోజకవర్గంలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో మంత్రి బుగ్గన చేసి చూపించారన్నారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు పేదల సంక్షేమం కోసం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధక్షులు దొరపల్లె చిరంజీవి, మల్యాల, బి.రామదుర్గం సర్పంచ్‌లు వెంకటలక్ష్మమ్మ, నాగన్న, నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ గోవిందరెడ్డి,రాజశేఖర్‌రెడ్డి,విజయభాస్కర్,మౌలాలీ,రంగన్న,వడ్డే శ్రీను,ఇంజయ్య,చాకలి కిట్టు ,వెంకటేష్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థులకు స్వీట్ తినిపిస్తున్న ప్రిన్సిపాల్ అబిదాబేగం

బేతంచెర్ల: స్థానిక కస్తూర్బా విద్యార్థినులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ అబిదాబేగం శనివారం తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 16 మంది బాలికలకు గాను 14 మంది ఉత్తీర్ణులు అయ్యారని, ద్వితీయ సంవత్సరంలో 21 మంది బాలికలకు గాను 18 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం లో 500 మార్కులకు గాను నీలావతి 463 మార్కులు సాధించిందన్నారు. ద్వితీయ సంవత్సరంలో మనిత 1000 మార్కులకు గాను 881 మార్కులు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

కేజీబీవీ విద్యార్థినులకు ఉత్తమ మార్కులు





రమ్యాభాయి మధుసంగీత మధుమణి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె కస్తూర్బా ఉర్దూ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ బి సునీత శనివారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో డి రమ్యాభాయి 895 మార్కులు, సి మధు సంగీత 892, ఎం భారతి 874 మార్కులు సాధించారన్నారు. ఇంటర్ మొదటి సంవవత్సరంలో బైపీసీ విభాగంలో విద్యార్థిని బి మధుమణి 390, సీ అనురాధ 362, హసీనా 354 మార్కులు సాధించారని చెప్పారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కాపులపల్లె గ్రామస్తులు

బనగానపల్లె రూరల్ : మండలంలోని కాపులపల్లె గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో కాపులపల్లె గ్రామానికి చెందిన గుర్రెడ్డి చెన్నకేశవ, కొండయ్య, శ్రీనివాసులు,ఉపేంద్ర,మహేంద్రబాబు, రమణయ్య, చిన్నపుల్లయ్య, బొజ్జయ్య, వెంకటేశ్వర్లుల కుటుంబాలు టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్ సీపీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు.

మంచి చేసిన ప్రభుత్వానికి పట్టం కట్టండి





ముస్లిం వీధి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీలో చేరిన మండపం వీధి వాసులతో ఎమ్మెల్యే కాటసాని, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి కోరారు. శనివారం అవుకు పట్టణంలోని మండపం వీధి, రాజా వీధి, ముస్లిం వీధుల్లో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకుడు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డితో కలిసి కాటసాని రామిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో బనగానపల్లె నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ముందుగా మండపం వీధికి చేరుకున్న కాటసాని, చల్లా కుటుంబ సభ్యు లకు కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా కాలనీల్లో వారు విస్తృతంగా పర్యటించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం మండపం వీధికి చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అల్లీభాయ్, దూదేకుల హుస్సేన్ బాషా, టైలర్ మౌలాలి, విజయ్‌కుమార్, సాయి కుమార్, తలారి వలిబాషా, పత్తి శివకుల్లాయి, నాగన్న, ఖాజా హుస్సేన్, రామాంజి, దూదేకుల పుల్లయ్య, దూదేకుల ఖాసీం , శివ ప్రసాద్, దూదేకుల శంకర్, షేక్ రఫీ, బాలఖాసీం, నూర్‌బాషా, దూదేకుల సుధీన్, పొన్నపాటి హరి, ఓబుళాపురం సుబ్బగురుడుకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని, కులమతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించటమేకాకుండా అభివృద్ధే అజెండాగా చేసుకొని పాలన సాగించారని గుర్తు చేశారు. మీ ఇంటికి మేలు జరిగి ఉంటేనే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వే యించి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను చల్లా కుటుంబ సభ్యులు అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించే పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో అవుకు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, నాయకులు కంపిలి నారాయణ, వేటూరి రమణ, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేగు వెంకటేశ్వర్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమళ్ల పుల్లారెడ్డి, పెద్దమునిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, జేఏసి కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు మంచి భవిష్యత్తు



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి స్వాగతం పలుకుతున్న పాస్టర్ విజయరాజు

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి మరోమారు ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. కొలిమిగుండ్లలో బైబిల్ మిషన్ పాస్టర్ విజయరాజు, రెవరెండ్ దేవరాజు ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులతో జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం కట్టుబడి పని చేసే నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. రెండేళ్ల పాటు కరోనా వచ్చినా గణనీయమైన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ఎక్కడా ఆపకుండా అమలు చేశారని గుర్తు చేశారు. త్వరలో జరిగే ఎన్నికలు సీఎం వైఎస్ జగన్ చెబుతున్నట్లు పేదలకు,పెత్తందార్లకు మధ్య జరుగుతున్నాయని, ఈయుద్ధంలో పేదవాడు గెలవాలన్నారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ రామాంజనేయులు, నాయకులు పేరం సూర్యనారాయణరెడ్డి, నందకిషోర్‌రెడ్డి, పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఎంకే నాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం నుంచి నిర్వహించే ఎన్నికల ప్రచారంలో భాగంగా రామతీర్థం, నందివర్గం, బీరవోలు, చెరువుపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్డు షో ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్ సీపీ శ్రేయేభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి



డోన్ టౌన్ : కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు (60) చికిత్సలు పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందినట్లు పట్టణ పోలీసు స్టేషన్ ఏఎస్‌ఐ భాస్కర్ తెలిపారు. డోన్ పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై వెంకటాపురం రోడ్డు సర్కిల్ వద్ద అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధున్ని ఈ నెల 7న స్ఫూర్తి సంస్థ సభ్యులు చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కోలుకోలేక మృతి చెందినట్లు ఆయన తెలిపారు. కర్నూలు మార్చురీలో ఆదివారం వరకు వృద్ధుడి మృతదేహాన్ని ఉంచుతామని, గుర్తించగలిగిన వ్యక్తులు సంప్రదించాలని పోలీసులు సూచించారు.

మహిళల సంక్షేమానికి సీఎం పెద్ద పీట



రుద్రవరం ప్రజలతో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: మహిళల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో సర్పంచ్ యుగంధర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గత టీడీపీ పాలనకు, వైఎస్సార్‌సీపీ పాలనకు తేడా గమనించాలన్నారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికల్లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూనినాగరాజు, శేఖరయ్య, మౌలాలీ, కృష్ణారెడ్డి, బాలుడు, బాలమద్దయ్య, వెంకట్రాముడు, ఎద్దులన్న, సీతారామాపురం, గోరుమానుకొండ సర్పంచ్‌లు వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుండెపోటుతో మృతి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణానికి చెందిన బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సయ్యద్ జాహిద్‌బిన్ మహమ్మద్(49) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఎన్‌డీఏ కూటమి నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, బీజేపీ నాయకులు బీవీ సుబ్బారెడ్డి, సయ్యద్ జాహిద్ బిన్ మహమ్మద్ తదితరులు సయ్యద్ జాహిద్ బిన్ మహమ్మద్ మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించారు.